


# హంసధ్వని

—డాక్టర్ మంతెన సూర్యనారాయణరాజు

దీక్షితులు భాగవతార్ కచేరీ చేస్తుంటే రాళ్ళు కరిగి పోతుంటాయంటారు సంగీత మర్మం తెలిసిన పెద్దలు. హంసధ్వని రాగం పాడితే ఆయనే పాడాలని, 'హంసధ్వని' దీక్షితులని పిలుస్తుంటారు సాటి గాయక శిఖామణులు. ఆయనకు ముగ్గురు కుమార్తెలు. పెద్ద పిల్ల కళ్యాణి. రెండవ పిల్ల హంస మూడవ పిల్ల భైరవి. వాళ్ళ పేర్లు కూడా దీక్షితులకి ఇష్టమైన రాగాల పేర్లే ! అన్ని రంగాల్లో హంస ధ్వని రాగమంటే ఆయనకి మహా ప్రాణం.

ఇంకో విశేషం కూడా ఈ సందర్భంలో చెప్పుకోవాలి. కుమార్తెల త్రయంలోనూ 'హంస' అంటే ఆయనకు పంచ ప్రాణాలు. సంవత్సరంలో మూడు వంతుల కాలం కచేరీల నిమిత్తం దేశ, విదేశాల్లో తిరుతుగూనే ఉంటాడు. రేడియో, టి. వి. ల్లోనైతేనేం, ఉత్తరాది, దక్షిణాది ప్రాంతాలలో అయితేనేం ప్రోగ్రాములు జాస్తి. అయితే ఇంచుమించు ఇంటి దగ్గర భార్యా పిల్లలతో గడిపే సమయం చాలా తక్కువ. దీక్షితులు భార్య చూడామణి. ఆమె చిత్తూరు జిల్లాలోని పుత్తూరు ప్రాంతానికి చెందిన వ్యక్తి. సంగీత కుటుంబం నుంచి వచ్చినదే !

తెల తెల వారుతుండగా వాళ్ళింట్లో భూపాలం, కాఫీలు తాగే టైమ్‌లో కాపీ రాగం ఎవరో ఒకరు పాడుతూ ఉంటారు. పెద్ద పిల్ల కల్యాణి చక్కగా భరత నాట్యం నేర్చుకుంది. మద్రాసులో ఆరంగేట్రం చేసింది. బాల్యంలోనే స్కూల్లో, కాలేజీలో బోలెడు బహుమతులు నృత్య పోటీల్లో గెలుచుకుంది. రెండో అమ్మాయి హంస మాత్రం పేరుకు కర్ణా టక సంగీతం నేర్చుకున్నా దానిమీద పూర్తిగా శ్రద్ధ చూపలేకపోయింది. డిస్కో, పాప్ వగైరా వెస్ట్రన్ మ్యూజిక్‌కు సంబంధించిన క్యాసెట్లు తెప్పించుకుని వింటూ ప్రాక్టీస్ చేస్తూ ఉండేది. దీక్షితులుకి ఆమె పద్ధతేం నచ్చేది కాదు. ఆఖరి కూతురు భైరవి గాత్ర సంగీతం పట్టుదలతో అభ్యసించింది. ఆకాశవాణిలో సెలెక్ట్ అయి కచేరీలు మొదలెట్టింది. కల్యాణికి మద్రాసుకు చెందిన ఒక సంగీత కుటుంబానికి చెందిన వ్యక్తితో పెళ్ళి కుదిరింది. పెళ్ళి కావడంతో, ఆమె చెన్నైలోనే టి. నగర్‌లో ఒక నాట్యం నేర్పే స్కూలు భర్త ప్రోత్సాహంతో ప్రారంభించింది. అది మూడు పువ్వులు, ఆరు కాయలుగా అభివృద్ధి కాసాగింది.

హంసకు ఇరవై ఏళ్ళు పైబడుతున్నా ఎందులోనూ, ఏ విధంగానూ రాణింపుకు రాలేకపోయింది. నలుగుర్లో ఆడ, మగ తేడా లేకుండా సోషల్‌గా మూవ్ అవుతుంది. ఎప్పటికైనా తనకో సినిమా ఛాన్స్‌తగలకపోతుందా ? అప్పుడు తానో గొప్ప ప్లేబాక్ సింగర్‌ని కాకపోతానా అనే ఆశతో జీవితాన్ని కలర్‌ఫుల్‌గా ఊహించుకోసాగింది. దానికి తగినట్లు సంఘంలో స్టేటస్, డబ్బూ దస్కం గల మగాళ్ళతో రాసుకు పూసుకు తిరగడం మొదలెట్టింది. చూడామణి అది గ్రహించి నీ పద్ధతి మార్చుకోమని హంసకు శత విధాలా నచ్చజెప్పి చూసింది. ఆమె తల్లి మాట ఖాతరు చెయ్యలేదు. భర్త చెవిలో కూతురు ప్రవర్తన గురించి నానా రకాలు చెప్పింది. దీక్షితులు సినిమా ఛాన్సులు రావాలంటే సంగీతం నేర్చుకోవడం మాటెలాగున్నా దొడ్డిదార్లు వెదుక్కోవాలి. వాటికి నేను ససేమిరా అంగీకరించను. నా మాట విని నా కూడానే వెళ్ళిన చోటికల్లా వస్తూ గాత్ర సహకారం అందించు. అప్పుడు నా తర్వాత నువ్వు సంగీత సామ్రాజ్యంలో నిలబడి నీ ఉనికిని నువ్వుచాటుకోవచ్చు అని సలహా ఇచ్చాడు హంసకు.

తండ్రి అంతటి వాడు సలహా ఇస్తే కూడా హంస అంగీకరించలేదు. "నాన్నా ! నేను నా స్వయం శక్తితో పైకి రాగలగాలిగాని నేను ఫలానా వారి కూతుర్ని అని దెబిరించి అవకాశాలు సంపాదించుకోవడం నా కిష్టం ఉండదు" అంటూ ఢంకా బజాయించి తన మనసులో మాట చెప్పేసింది. దీక్షితులు నిగ్రహంతో "నీ ఇష్టం అయితే ! నేను చెప్పాల్సింది చెప్పాను. నీ కేది సుగమమో నువ్వే నిర్ణయించుకో !" అంటూ ఆమె స్వేచ్ఛకు వంతపాడాడు. నా ఫ్రెండ్ ఒకాయన నన్ను మద్రాసు తీసికెళ్ళి తెలిసిన వాళ్ళకు రికమండ్ చేయించి సినిమాల్లో సింగర్ ఛాన్స్ ఇప్పిస్తానన్నాడు అంది తల్లితో హంస. అసలే రోజులు బాగుండలేదు. తల్లీ నువ్వు ఆడ పిల్లవు. పెళ్ళి కావలసిన దానివి అని చెప్పి ఎంత వద్దన్నా వినిపించుకోకుండా హంస చెన్నై వెళ్ళిపోయింది. ఇంతకీ తనకి ఛాన్స్ ఇప్పిస్తానన్న వ్యక్తి ఆ ఊళ్ళో కేబుల్ ఆపరేటరైన లింగేష్. వాడొక పేర సైట్ !

వారం రోజులు గడిచాక హంస తిరిగి ఇంటికి చేరుకుంది. వచ్చినప్పటి నుంచి మౌనంగానే ఇంట్లో చాలా మితంగా మాట్లాడుతూ తన పనులు తాను చూసుకోసాగింది. కుంభకోణంలో కచేరీ చేసి దీక్షితులు మరుసటి రోజు ఇంటికి వచ్చాడు. చూడామణి భర్తను ఎగదోసి అక్కడ ఏమన్నా అవకాశాలు వచ్చాయేమో కనుక్కోమంది. దీక్షితులు హంసని అవకాశాల గురించి ఆరా తీశాడు. అప్పుడు హంస ముభావంగానే లేదన్నట్లు తల అడ్డంగా ఊపింది. కేబుల్ నడిపే వ్యక్తి దీక్షితులు ఇంటి దగ్గర లేడనుకుని హంసకు ఫోన్ చేశాడు. దీక్షితులు ఫోన్ ఎత్తి "హలో" అన్నాడు. లింగేష్ మాట్లాడుతున్నదిహంస అనుకుని పచ్చి పచ్చిగా మాట్లాడాడు. అంతటి విద్వాంసుడు

ఖంగు తినక తప్పలేదు. ఫోన్‌లోనే వీడు ఇంత నీచంగా మాట్లాడుతున్నాడు కొంపదీసి దీన్నిగాని అడ్డం పెట్టుకుని "శివ... శివ..." అంటూ ఆ పై మాట అన్లేక ఆగిపోయాడు.

వంచిన తల ఎత్తలేదు హంస... ఇదేదో అక్కడ కూడని పని చేసి ఉంటుందేమోనని భావించింది చూడామణి. ఆ ముక్కే ఉండబట్టలేక భర్త ముఖం మీద అంటే అతను భార్య వైపు గుడ్లు ఉరిమి చూశాడు. ఇంటి పట్టునే ఉండమని చెప్పి నెల రోజుల్లో హంసకు దూరపు బంధువుల అబ్బాయితో దీక్షితులు పెళ్ళి నిశ్చయం చేశాడు. శుభలేఖలు కూడా వేయించాడు. తన లక్ష్యం నెరవేరకుండా పెళ్ళీ పెటాకులు తనకు వద్దని బ్లేడుతో హంస వళ్ళంతా చీరుకుని గాయాలు చేసుకుంది. రక్తం కారుతూండగా ఆమె తల్లి కూతుర్ని చూసి గుండెలు బాదుకుంటూ పరుగు పరుగున వెళ్ళి విషయం దీక్షితులు చెవిలో వేసింది. శుభలేఖలు వేసినవి వేసినట్టుగానే కట్టగట్టి అటక మీద పెట్టించాడు. గత్యంతరం లేక ఏవో కుంటి సాకులు చెప్పి పెళ్ళిని మరో ఆరు నెలలు వాయిదా వేయించాడు దీక్షితులు. మగ పెళ్ళి వారు మర్యాదస్తులు కాబట్టి దీక్షితుల్ని ఏమీ అల్లరి పెట్టలేదు. పాపం ఎక్కడ ఎటువంటి అవాంతరం వచ్చిందోనని బుద్ధిగా ఊరుకున్నారు. మీ ఇష్టం అన్నారు. హంస పద్ధతుల్లో, ప్రవర్తనలో మార్పేం కనిపించలేదు. తన సినిమా రంగ ప్రవేశ ప్రయత్నాలూ మానలేదు.



భైరవికి మైనారిటీ తీరిపోయింది. ఏ. ఐ. ఆర్. లో స్టాఫ్ ఆర్టిస్టుగా ఎన్నికై ఉద్యోగంలో చేరింది. మూడు నెలలు తిరగకుండానే తన తోటి ఉద్యోగస్థుని ప్రేమలో పడింది. భయపడుతూనే ఆ విషయం తల్లికి చెప్పింది. తల్లిదండ్రులు అంగీకారంతో అతనిని పెళ్లి చేసుకుంది. హంస మాత్రం తండ్రి పెళ్ళి చేస్తానన్నా, చేసుకోమన్నా కొరకరాని కొయ్యలా ఎటువంటి జవాబూ చెప్పలేదు. భైరవి పెళ్ళయ్యాకా తల్లిదండ్రులకు భారం అనిపించకుండా ఉండాలని భర్తతో విశాఖపట్టణంలో కాపురం పెట్టేసింది. తనకు చెయ్యకుండా తండ్రి చెల్లికి పెళ్ళి చేస్తున్నాడని హంస ఏ మాత్రం దిగులు చెందలేదు. దీక్షితులు కూడా హంసను దాని కర్మ ఎలాగుంటే అలా జరుగుతుందని ఆమె పెళ్ళి విషయం ఆమెకే వదిలేశాడు. కాలచక్రంలో మరో ఆరు నెలలు ముందుకు పరిగెట్టాయి.

★ ★ ★ ★

గాత్ర సౌలభ్యం ఉంది కాబట్టి దీక్షితులు ఏది పాడినా నాగు పాములు నాట్యం చేస్తాయి. గుక్కపట్టి ఏడ్చే పసి కందులు ఏడుపు ఆపి ఆనంద డోలికల్లో తేలియాడుతారు. "ఆవులు పుష్కలంగా పాలిస్తాయి" అనే కీర్తి గాయకుడిగా అతనికే దక్కుతుంది. నిజమే ! ఇప్పుడతను రెండో పిల్ల హంసను ఓ అయ్యచేతిలో పెట్టి తీర్థ యాత్రలు చేసొద్దాం అని భార్యకు చెప్పాడు... అప్పటితో బాధ్యతలన్నీ తీరినట్లవుతుంది అనుకున్నాడు. పెళ్ళి మాట ఎత్తితే హంస ఏమీ మాట్లాడలేదు. అప్పుడు చూడామణి పెళ్ళి గాని పిల్లను ఇంట్లో ఒక్కదాన్నే వదిలేసి వెళ్ళడం బాగుండదు అంది. తర్వాత వెళ్ళొచ్చు అని దీక్షితులితో చెప్పింది. ఉండబట్టలేక ఉత్తరాది యాత్రలకు వెళ్తున్నాం మీ అమ్మా నేనూ ! నువ్వు కూడా రారాదూ అని అడిగాడు... అందుకు హంస నే నింకా అనుకున్న లక్ష్యాన్ని సాధించకుండా ఎక్కడికీ రాను. నువ్వూ, అమ్మా వెళ్ళాలంటే వెళ్ళిరండి. నా మానాన నన్ను వదిలేయండి అంటూ నిర్లక్ష్యంగా జవాబు చెప్పింది.

చూడామణి "నా మనసేదో కీడును శంకిస్తోంది. నేను దీనికో దారి దొరికితే కానీ ఎక్కడికీ రాలేను" అని భర్తతో చెప్పింది. కోపంగా దీక్షితులు "అయితే నీ ఖర్మ అఘోరించు" అన్నాడు.

దైవికంగా నాలుగు రోజులు గడిచాక ఢిల్లీలోని ఆంధ్రా అసోసియేషన్ వాళ్ళు త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు జరుపుకుంటున్నాం ! అందులో భాగంగా మీ కచేరీ ఏర్పాటు చెయ్యాలనుకుంటున్నాం ! మీ అంగీకారం తెలియజేస్తూ ఒకరిద్దర్నీ తెచ్చుకున్నా ఆ ఖర్చులు మేమే భరిస్తాం అని వెయ్యి రూపాయలు డి. డి. పంపించారు. దీక్షితులు భార్య చూడామణితో "ఇంతకన్నా మంచి అవకాశం రాదే ! నా మాట విని రావే !" అంటూ భార్యను ఒత్తిడి చేశాడు. ఆమెకు మనస్సులో వెళ్ళాలనే సంకల్పం బలపడింది. పనిలో పని కాశీ, గయ, ప్రయాగ, హరిద్వార్, ఋషీకేశ్ వగైరాలు అన్నీ చూసివద్దామండి అని చెప్పి బట్టలు సర్దుకుంది. తల్లిదండ్రుల్ని రైలు ఎక్కించి హంస ఇంటికి తిరిగి వచ్చింది. కేబుల్ ఆపరేటర్ లింగేష్ హంస వాళ్ళ అమ్మా నాన్నలు యాత్రలకు బయలుదేరివెళ్ళారని తెలుసుకుని ఆమె కోసం పరిగెట్టుకుని వచ్చాడు. ఒగురుస్తూ ఆమెతో "నువ్వు వెంటనే బయల్దేరు హంసా ! మనం మద్రాసు బయల్దేరి వెళ్ళాలి. కొత్త వాళ్ళతో మా ఫ్రెండ్ ఒక టి. వి. సీరియల్ తీస్తున్నాడు. అందులో టైటిల్ సాంగ్ నువ్వు పాడాలి. హరియప్" అంటూ ఆశ చూపాడు.

లేడికి లేచిందే పరుగన్నట్లు అతనితో పాటు హంస పినాకినీ ఎక్స్‌ప్రెస్‌లో చెన్నై బయల్దేరి వెళ్ళింది. కంగారు ప్రయాణంలో బట్టలూ, నగలూ ఒక దానికొక్కటి మరిచిపోయింది తెచ్చుకోవడం. పది రోజుల పాటు గోళ్ళు గిల్లుకుంటూ ఖాళీగా హోటల్‌లో తింటూ కూనిరాగాలు తీస్తూ గడిపింది.

తీసికెళ్ళిన సొమ్ము లాడ్జింగ్ అండ్ బోర్డింగ్‌కు అయిపోయింది. లింగేష్ పుణ్యమా అంటూ

## షారుఖ్ తమిళ్ డైలాగులు

'బాద్షా' చిత్రం తరువాత షారూఖ్‌ఖాన్‌కు లేడీ ఫాన్స్ మరింత పెరిగార్త. కాని మాట్లాట్టానిక్కూడా తీరికలేనంత బిజీ అయ్యాడు షారూఖ్. సొంత సినిమా 'ఫిర్ భీ దిల్ హై హిందుస్తానీ' షూటింగులు, లండన్‌లో స్టేజిషోలు, కాలికి తగిలిన దెబ్బకు ట్రీట్‌మెంటు —వీటితో నానా తంటాలూ పడుతున్నాడు ఖాన్‌సాబ్.



అసలు విషయం చెప్పుకుందాం. తమిళంలో కమలహాసన్ నిర్మిస్తున్న 'హే రామ్' చిత్రంలో షారూఖ్‌ఖాన్‌కు ఎవరూ డబ్బింగ్ చెప్పలేదు. అంటే షారూఖ్‌ఖాన్ తన సొంత గొంతుతోనే తమిళం డైలాగులు చెబుతున్నాడు. అంటే తమిళ హీరో కూడా అయిపోతాడా ఏం?

## సిండీ భర్తకు పుత్రోత్సాహం

"తల్లీ బిడ్డా చంద్రమండలం నుంచి వచ్చినట్లున్నారు"—సూపర్ మోడల్ సిండీ క్రాఫర్డ్ ప్రసవించగానే ఆమె పి.ఆర్.పి (పబ్లిక్ రిలేషన్స్ పర్సన్) బయటికి వచ్చి సంతోషంగా అన్న మాటలివి. లాస్ ఏంజిల్స్‌లోని ఒక హాస్పిటల్లో ఈ మధ్య సిండీ మగబిడ్డను ప్రసవించింది. తండ్రి పేరు కలిసి వచ్చేలా వాడికి ప్రెస్లీ వాకర్ గెర్బర్ అని పేరు పెట్టారు.




ప్రెస్లీ పుట్టినప్పుడు 8 పౌండ్ల 4 ఔన్సుల బరువు, 20 అంగుళాల పొడవు ఉన్నట్లు ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి. 33 ఏళ్ల సిండీ, ఆమె భర్త రాండే గెర్బర్...తాము తల్లిదండ్రులైన ఆనందంలో మునిగి తేలుతుండగా సిండీకి ఒక ఆశ్చర్యకరమైన వార్త తెలిసింది. ఆమె మాజీ భర్త, 49 ఏళ్ల హాలీవుడ్ స్టార్ రిచర్డ్ గెరె కూడా తండ్రి కాబోతున్నాడన్నది ఆ వార్త సారాంశం. రిచర్డ్ గర్ల్‌ఫ్రెండ్, నటి క్యారీ లోవెల్ (37) రేపో మాపో తల్లి కావచ్చు.

ఇందులో కొసమెరుపు ఏమిటంటే...రిచర్డ్ వల్ల తనకు సంతాన భాగ్యం కలుగక పోవడంతో (పిల్లలంటే రిచర్డ్‌కు అంత ఇంట్రెస్ట్ లేదట) సిండీ క్రాఫర్డ్ నాలుగేళ్ల క్రితమే అతడికి విడాకులిచ్చింది.

అయిదు కాసుల లాకెట్ పన్నెండు వేలకు గతిలేక అమ్మేయాల్సొచ్చింది. ఇద్దరి ఖర్చంటే మాటలా ! పదమూడో రోజు పాట రికార్డింగ్ అయ్యిందనిపించాక హంస నేనింక ఇంటి కెళ్తాను. ఇంట్లో ఎవరూ లేరు అంది. లింగేష్ దానికి అంగీకరించలేదు. గుటకలు మింగుతూ అతడు ఆమెతో "ఆ సీరియల్ తీసిన ప్రొడ్యూసర్ ... హంసా ! ని... న్ను ... నిన్ను... అదే... ఒ... క్క... సారి..." అంటూ అర్థోక్తిగా చెప్పి ఆగిపోయాడు.

సహనం నశించిపోయిన హంస రెచ్చిపోతూ మీది మీది కెళ్ళి "నువ్వు మంచివాడివని కూడా వస్తే, డబ్బు క్షవరం ఒకటి. పైగా నగా నట్రా అమ్ముకుని తినాల్సొచ్చింది. వీటికి సాయం నా శీలాన్ని కూడా వాడికి తాకట్టు పెట్టగల డాఫర్‌గా తయారయ్యావన్న మాట. ఛీ... ! ఛీ... ! ఛీ... ! నీ నీచ బుద్ధి ఇప్పటికి తెలిసింది. అయినా నిన్ననేం లాభం. నా బలహీనతల్ని..." అంటూండగానే ఆమె గొంతు దుఃఖంతో పూడుకుపోయింది. లింగేష్ హంస మాటలకు కోపంతో ముఖం కందగడ్డలా మారి ఆమె దగ్గరికి వచ్చాడు... "ఏంటే ! మహా పతివ్రతలా మాట్లాడుతున్నావు. ముందు నా కూడారా ! వాడి కోర్కె తీర్చు. లేకుంటే నువ్వు ఆ ఊళ్ళో ఎలా బ్రతకగలవో అదీ చూస్తా !" అన్నాడు. హంస ఉద్రిక్తురాలై అతని ముఖం మీద ముఖం పెట్టి వీరవనితలా గర్జిస్తూ "నీకు దమ్ముంటే అలా చెయ్యి. నీ బతుకు, నీ బ్లూ ఫిలింల గుట్టు పోలీసుల ముందు బట్టబయలు చేస్తా ! నువ్వు ఇటువంటి నాగు పామువని తెలీక పూసుకుని తిరిగాను ఇన్నాళ్ళూ ! నీ కూడా నిన్ను నమ్మి వచ్చినందుకు మంచి శాస్తి జరిగింది. బై... !" అంటూ పెట్టే బేడా సర్దుకుని టాక్సీని పిలిచి సెంట్రల్ స్టేషన్‌కి బయల్దేరింది. లింగేష్ ఆమె ధైర్యానికి, తన గుట్టు రట్టు చేస్తుందేమోననే భయంతో కొయ్యబారిపోయాడు. ప్రతిఘటించలేని అశక్తుడయ్యాడు.



ఆ టి. వి. సీరియల్ నిర్మాత లింగేష్‌ని హంసను తీసుకుని వచ్చి తనకు అప్పజెబుతానన్న మాట నిలబెట్టుకోలేనందుకు బాగా తిట్టి అవమానించాడు. అంతేకాదు. నీ ముఖం నా కింకెప్పుడూ చూపించకుండాపో ! మళ్ళీ మెడ్రాసులో ఎక్కడన్నా కనిపిస్తే నిన్ను కాల్చిపారేస్తాను అంటూ బూటు కాలితో తన్నాడు. అవమాన భారంతో లింగేష్ రైలెక్కి స్వంత ఊరు చేరుకున్నాడు. పగ తీర్చుకుందామని పథకం వేస్తే హంస తన బ్లూఫిలింస్ వ్యాపారం బయటపెడుతుందేమోనని గమ్మున ఉండిపోయాడు. హంస ఇల్లు చేరేటప్పటికి ఆమె తల్లిదండ్రులు అర్థంతరంగా తీర్థయాత్రలు ముగించుకుని తిరిగి చక్కా వచ్చారు. విషయం ఏమిటంటే హంస మద్రాసు వెళ్ళిన పదమూడో రోజు దీక్షితులు గారి ఇంట్లో దొంగలు పడి దోచేశారు. చూడామణి, దీక్షితులు హంసను అనరాని మాటలు అన్నారు. ఆమెతీనింక బ్రతకడం అనవసరం అనుకుంది. అహం దెబ్బతింది. భవిష్యత్తు ఎలాగుంటుందో ఊహకందకుండా ఉంది. నిద్రమాత్రలు ఎక్కువగా మింగేసింది. దానితో తెల్లవారేటప్పటికి కోమాలోకి వెళ్ళిపోయింది.

మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్లైంది. ఎప్పుడూ ఇంటా —బయటా ప్రయాణంలో ఏదో రాగాన్ని "హం" చేసుకుంటూ తిరిగే దీక్షితుల స్వరాల్లో అపశృతులు దొర్ల సాగాయి. గత ముప్పై నాలుగేళ్ళుగా తాను సంపాదించుకున్న ఎన్నో షీల్డులు, గోల్డ్ మెడల్స్, నగా నట్రా, వెండి కప్పులు, సింహతలాటాలు, పట్టు బట్టలు ఒక్కటేవిటి దొంగలు అన్నీ ఊడ్చుకుపోయారు. విలువైన వస్తువు ఒక్కటి మిగిలిస్తే ఒట్టు. ఇటు చూస్తే కూతురు హంస చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతోంది. ఒకసారి ఇటువంటి యమునా ఘట్టంలో ఉండి కూడా ఆలిండియా రేడియో ప్రోగ్రామ్ కని వెళ్ళి ప్రారంభంలో నేనింక పాడలేనని చక్కా వచ్చేశాడు... మరో పర్యాయం అన్నమాచార్య ఆరాధనోత్సవాలకని వెళ్ళి నాలుగు ప్రోగ్రాములు ఇచ్చి అపశ్రుతులు పాడి ఉన్న పేరుకు రిమార్కు తగిలించుకుని వెనుదిరిగి వచ్చేశాడు. ఇటుపైన నలుగురిలో తల ఎత్తుకుని తిరగలేని స్థితి ఏర్పడింది అతనికి. హంసకు ఎంత వైద్యం చేయించినా ఆమె కోలుకోలేకపోయింది.

నేడు దీక్షితార్ భాగవతార్‌ని హింసిస్తున్నదల్లా ఒక్కటే ! అదే హంస అనుభవిస్తున్న మౌన హింస, ఇటు చావూ రాక అటు బ్రతకలేక ఉన్నట్లూ కాక వెర్రిమా లోకంలా అర్థం కాని, అర్థంలేని చూపులు ఆమెవి. సంగీత సరస్వతిగా పేరు గాంచి తన గానామృత వాహినిలో శ్రోతల్ని తన్మయుల్ని చేసి, తానీనాడు వార్థక్య భారం చేత సాంసారికమైన గృహచ్ఛిద్రాల కారణంగా హంస పుణ్యమా అని హంసధ్వని రాగం కూడా గొంతులో నేడు హింసకు గురికాక తప్పలేదు. అదీకాక ఎంతో మమతానురాగాలు పంచి ప్రాణానికి ప్రాణంగా పెంచుకున్న తన గారాల పట్టి హంస జీవచ్ఛవంలా మారిపోయింది. ఆమె ఈనాడు పాడలేదు. అందరిలాగా గలగలా అందంగా మాట్లాడలేదు. హంసలా నడవలేదు. తను ఆమెను వదిలి ఉండే అవకాశమే లేదు. పెద్ద పిల్ల కళ్యాణి, చిన్న కూతురు భైరవి తల్లి దండ్రుల్ని హంసతోపాటు తమ ఇంటికి రమ్మంటే తమ ఇంటికి రమ్మని బ్రతిమాలినా వెళ్ళడానికి ఆయనకి మనస్కరించలేదు. భార్య చూడామణి హంస నూరేళ్ళ జీవితం చైతన్య హీనమైనందుకు బెంగతో మంచంపట్టింది. ●

## ఆయనెక్కడ?... నువ్వెక్కడ?

అన్నాట్ట రజ్ కంవర్. ఎవర్ని? సాక్షాత్తూ ధర్మేంద్ర పుత్రుడు బాబీదేవల్‌ను. ఎందుకట? ఇటీవల బాబీ తను మార్చుకున్న హెయిర్ స్టయిల్‌తో అందర్నీ ఆకర్షిస్తున్నాట్ట. మరేంలేదు, అదచ్చం ధర్మేంద్ర హెయిర్ స్టయిల్లాగే ఉంది మరి? (ఫొటోలో చూడండి)



రజ్‌కంవర్ కొత్త చిత్రం షూటింగులప్పుడు బాబీ నటన, అలనాటి ధర్మేంద్ర చిత్రాలను తలపించిందిట. దాంతో ఒళ్లుమండిన రజ్‌కంవర్ చాల్చాల్లే నాయనా! పంజాబు సింహమైన ధర్మేంద్ర గారెక్కడ? ఇవాళ మొదలెట్టిన నువ్వెక్కడ? మరీ కాపీయింగ్ అంత బావుండదేమో!

అన్నట్టు దానికి చిన్నసింహం ఏమందో తెలుసా? "అరే యార్, కాస్త ప్రయత్నించనీయవయ్యా!" అన్నాట్ట. అంటే అనుకరణతో నటనొచ్చేస్తుందని అతని అభిప్రాయమా?



## అసలు కిటుకు

వారానికి కనీసం మూడు సార్లైనా సెక్స్‌లో పాల్గొనేవారు తమ వయసుకన్నా పదేళ్లు చిన్నవారిగా కనిపిస్తారని న్యూరో సైకాలజిస్టులు అంటున్నారు. డేవిడ్ వీక్స్ అనే న్యూరో సైకాలజిస్టు సుమారు పదేళ్లు సర్వే జరిపి ఈ విషయం కనుకొన్నారు. అమెరికాకు చెందిన ఈ డాక్టర్ బ్రిటన్, ఐరోపా, అమెరికా దేశాలకు చెందిన 1750మంది దంపతుల లైంగిక అలవాట్లను విశ్లేషించి డేవిడ్ వీక్ పై నిర్ధారణకు వచ్చారు. తరచు సెక్‌లో పాల్గొనే వారిలో కొన్ని ప్రత్యేక మైన హార్మోన్లు విరివిగా విడుదలై వారిని మానసిక, శారీరక ఒత్తిళ్లనుంచి కాపాడతాయట. అయితే ఏదో మొక్కుబడిగా పక్కలెక్కేవారికి మాత్రం ఇది వర్తించదని డేవిడ్ చెబుతున్నారు.